మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :173 ఎడిటర్: గొడిశాల సోమయ్య గురువారం 21-11-2024 పేజీలు :4 వెల : 2రూ

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

# కేటీఆర్ జైలుకే..

## మనసులో మాట బయటపెట్టిన సీఎ రేవంత్



**నమస్తే హైదరాబాద్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌నుద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న నేపథ్యంలో వేములవాడలో నిర్వహించిన ప్రజా విజయోత్సవ సభలో ఆయన పాల్గొన్నారు. మిడ్‌మానేరు నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తామని ఈ సందర్భంగా సీఎం హామీ ఇచ్చారు. కొన్నేళ్లుగా వాయిదా పడుతూవస్తున్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. తమ మంత్రులు ఎప్పటికప్పుడు ప్రాజెక్టులపై సమీక్షిస్తారని చెప్పారు. ప్రజలకు మంచి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రేవంత్ రెడ్డి తెలిపారు. అదే సమయంలో కేటీఆర్ లక్ష్యంగా సంచలన వ్యాఖ్యలు చేశారు.అభివృద్ధి ప్రాజెక్టుల కోసం సేకరించే భూమికి రైతులకు రెండు రెట్ల పరిహారం ఇస్తామన్నారు. భూములు తీసుకుని గత బీఆర్ఎస్ ప్రభుత్వంలా పరిహారం ఇవ్వకుండా తప్పించుకోమన్నారు. భూమి మార్కెట్ ధర రూ.10 లక్షలు ఉంటే రూ.30 లక్షల పరిహారం ఇస్తామన్నారు. నష్ట పరిహారం ఎక్కువ ఇస్తే భూయజమానులు తమ భూములు ఇచ్చేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తారన్నారు. పరిశ్రమలు రావాలంటే భూసేకరణ చేయాల్సిందేనన్నారు. తెలంగాణకు పరిశ్రమలు వద్దని బీఆర్ఎస్ కోరుకుంటుందా అని సీఎం ప్రశ్నించారు. ప్రభుత్వంలో ఉంటూ కుట్రలు చేశారంటూ కేటీఆర్‌పై రేవంత్ మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సక్రమంగా పరిహారం ఇవ్వలేదన్నారు. కుట్రలు చేసిన కేటీఆర్ ఊచలు లెక్కపెడతారంటూ హెచ్చరించారు. కేటీఆర్ చేసిన కుట్రలను గమనిస్తున్నామని రేవంత్ పేర్కొన్నారు. ఎంత ఎగురుతావో ఎగురంటూ చురకలంటించారు. కేటీఆర్ తన వైఖరి మార్చుకోవాలని రేవంత్ పరోక్షంగా సూచించారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాపై సీఎం రేవంత్ వరాలజల్లు



**నమస్తే హైదరాబాద్ :** రాజన్న సిరిసిల్ల, నవంబర్ 20: రాజన్న సిరిసిల్ల జిల్లాపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరాల జల్లు కురిపించారు. జిల్లాలో పర్యటన సందర్భంగా పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు, భూమి పూజలు చేయనున్నారు. ప్రజాపాలన తొలి ఏడాదిలోనే మొత్తం రూ.694.50 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు శ్రీకారం చుట్టారు సీఎం. రూ. 76 కోట్లతో చేపట్టే శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి పనులకు ధర్మగుండం వద్ద శంఖుస్థాపన చేయనున్నారు. రూ.35.25 కోట్లతో చేపట్టే అన్నదానం సత్రం నిర్మాణ పనులు ప్రారంభించనున్నారు. రూ. 45 కోట్లతో చేపట్టే మూల వాగు బ్రిడ్జి నుంచి దేవస్థానం వరకు రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. రూ. 166 కోట్లతో చేపట్టే వైద్య కళాశాల, హాస్టల్ బ్లాక్ నిర్మాణ పనులకు సీఎం భూమి పూజ చేస్తారు. రూ.50 కోట్లతో నూలు డిపో నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టనున్నారు. రూ. 52 కోట్లతో కొనరావుపేట మండలంలో చేపట్టే హై లెవెల్ బ్రిడ్జి పనులు, రూ. 3 కోట్లతో నిర్మించే డ్రైన్ పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. రూ.235 కోట్లతో 4696 మిడ్ మానేరు రిజర్వాయర్ నిర్వాసితులకు నిర్మించే ఇందిరమ్మ ఇండ్ల పనులకు భూమి పూజ చేస్తారు. మేడిపల్లి మండలంలో జూనియర్ కళాశాల రుద్రంగి మండల కేంద్రంలో అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రానికి శంకుస్థాపన చేయనున్నారు. సిరిసిల్ల లో రూ. 26 కోట్లతో నిర్మించిన ఎస్పీ కార్యాలయ భవనం, వేములవాడలో రూ. కోటి 45 లక్షలతో నిర్మించిన జిల్లా గ్రంధాలయ భవనం, రూ. 4 కోట్ల 80 లక్షలతో నిర్మించిన వర్కింగ్ ఉమెన్ హాస్టల్ భవనాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారుర. గల్ఫ్ దేశాలలో మరణించిన 17 కుటుంబాలకు 85 లక్షల పరిహారం పంపిణీ చేయనున్నారు. 631 శివశక్తి మహిళా సంఘాలకు రూ.102 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును సీఎం రేవంత్ పంపిణీ చేయనున్నారు.


# లగచర్ల ఘటనపై బీజేపీ ఎంపీల సంచలన వ్యాఖ్యలు




**నమస్తే హైదరాబాద్ :** సంగారెడ్డి జిల్లా: సీఎం రేవంత్‌రెడ్డికు ఫార్మా కంపెనీలపై అంత ప్రేమ ఎందుకని బీజేపీ ఎంపీ డీకే అరుణ ప్రశ్నించారు. ఇవాళ(సోమవారం) సంగారెడ్డి జిల్లాలోని సెంట్రల్ జైలు వద్దకు వెళ్లి లగచర్ల కేసులో జైలులో ఉన్న 16 మందితో బీజేపీ ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ, ఆ పార్టీ కీలక నేతలు ములాఖత్ అయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ.. లగచర్ల గ్రామంలో ఫార్మా కంపెనీకి భూమి ఇవ్వబోమని 8 నెలలుగా ఆందోళన చేస్తున్నారని అన్నారు. బలవంతంగా భూములు లాక్కుంటామని అధికారులు చెప్పడంతో రైతులు ఆగ్రహానికి గురయ్యారని చెప్పారు. రైతులు ప్రజాభిప్రాయ సేకరణను బహిష్కరించారని అన్నారు. వాస్తవంగా ప్రజాభిప్రాయ సేకరణకు రాకపోతే వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక్కరే ఎందుకు వెళ్లారని నిలదీశారు. పోలీసుల వైఫల్యంతోనే ఈ ఘటన జరిగిందని చెప్పారు. సీఎం రేవంత్

2లో


# గ్యాంగ్‌స్టర్ల రాజధానిగా ఢిల్లీ: సీఎం



**నమస్తే హైదరాబాద్ :** న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో ఇటీవల కాలంలో కాల్పులు, హత్యా ఘటనలు తరచు చోటుచేసుకోవడంపై కేంద్ర ప్రభుత్వంపై ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి ఘాటు విమర్శలు గుప్పించారు. ఢిల్లీలో శాంతిభద్రతల పరిస్థితి దిగజారిందంటూ కేంద్ర మంత్రి అమిత్‌షాను తప్పుపట్టారు. దేశరాజధాని గ్యాంగ్‌స్టర్ రాజధాని గా మారిందని అన్నారు. 'ఢిల్లీ గ్యాంగ్‌స్టర్ల రాజధానిగా మారింది. నేరస్థులు, దోపిడీదారులు, గూండాలకు భయం లేకుండా పోయింది. ఎప్పుడైనా కాల్పులు జరుపుతాం,

2లో

# సీఎం రేవంత్‌లో విషయం తక్కువ.. విషం ఎక్కువ: హరీష్ రావు



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, నవంబర్ 20: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌కు వచ్చేది అయితే ఒట్లు.. లేదంటే తిట్లు మాత్రమేనని ఎద్దేవా చేశారు. బుధవారం నాడు మహబూబ్‌నగర్ జిల్లా సీసీకుంట మండలం కురుమూర్తి స్వామి ఆలయానికి వచ్చారు హరీష్ రావు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం ఆలయం బయట మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని.. పాలకుడు ప్రజలను మోసం చేయకుండా ఉ ండాలని కురుమూర్తి స్వామిని వేడుకున్నట్లు హరీష్ రావు చెప్పారు. కురుమూర్తి స్వామి మీద ఒట్టు పెట్టి.. ఋణ మాఫీ చేస్తామన్న సీఎం రేవంత్.. ఇప్పుడు ఆ మాట తప్పాడని ఎద్దేవా చేశారు. ఆలయానికి వస్తున్న దారిలో ఎంతో మంది రైతులను అడిగామని.. ఏ ఒక్కరూ సంతోషంగా లేరని చెప్పుకొచ్చారు.పాలకుడు మాట తప్పితే.. ఆ ప్రాంతానికి నష్టం జరుగుతదన్నారు హరీష్ రావు. 'మొన్న ఇక్కడికి వచ్చి స్వామి వారిని క్షమించమని అడుగుతారేమో అనుకున్న.. కానీ సీఎం రేవంత్ మరోసారి మోసం చేశాడు. అందుకే.. సీఎం రేవంత్‌ను క్షమించు.. ప్రజలను కాపాడమని స్వామి వారిని కోరుకున్నాను.' అని హరీష్ రావు చెప్పుకొచ్చారు. వరంగల్‌లో ఏదైనా హామీలు నెరవేర్చే అంశంపై మాట్లాడుతారు అనుకున్నానని చెప్పారు. సీఎం రేవంత్‌కు అయితే ఒట్లు వేయడం.. లేదంటే తిట్లు మాత్రమే వచ్చునని విమర్శించారు. వరంగల్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలు ఒక్కటీ అమలు కాలేదని దుయ్యబట్టారు. ప్రజలను దగా చేయడం.. ప్రతిపక్షాలపై పగపట్టడం తప్ప ఆయన చేసిందేమీ లేదన్నారు. తెలంగాణ ఏమీ కోల్పోలేదని రేవంత్ చెబుతున్నారని.. ప్రజలు రైతుబంధు, బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్, చేపలు, గొర్రెలు సహా అనేక పథకాలను కోల్పోయారని హరీష్ రావు గుర్తు చేశారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక.. బి ట్యాక్స్ వచ్చిందని హరీష్ రావు విమర్శించారు. హైదరాబాద్‌లో ఇల్లు కట్టాలంటే ఆర్ ట్యాక్స్, యూ ట్యాక్స్, బి ట్యాక్స్ కట్టాల్సి వస్తోందంటూ తీవ్ర ఆరోపణలు చేశారు.

# గ్రూప్-1 పిటిషన్లపై విచారణ నవంబర్ 26కు వాయిదా




**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్ : గ్రూప్-1 నోటిఫికేషన్‌పై దాఖలైన పిటిషన్లను హైకోర్టు బుధవారం విచారించింది. విచారణ అనంతరం తదుపరి విచారణను నవంబర్ 26వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. జీవో-29, ట్రాన్స్‌జెండర్ రిజర్వేషన్లు, లోకల్, నాన్ లోకల్ అంశాలపై దాఖలైన పిటిషన్లను హైకోర్టు

2లో

# బీఆర్ఎస్ చెట్టును ఎలా మొలవనివ్వవో చూస్తాం



**నమస్తే హైదరాబాద్ :** వరంగల్, నవంబర్ 20 : కేసీఆర్ అనే మొక్కను తెలంగాణ గడ్డపై మళ్లీ మొలకెత్తనివ్వబోమని హనుమకొండలో జరిగిన ప్రజాపాలన విజయోత్సవ సభలో సీఎం రేవంత్ రెడ్డిచేసిన వ్యాఖ్యలు పెను దుమారాన్ని రేపుతున్నాయి. రేవంత్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. తాజాగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుముఖ్యమంత్రిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. "బిడ్డా రేవంత్... బీఆర్ఎస్ చెట్టును ఎలా మొలవనివ్వవో మేము చూస్తాం" అని అన్నారు. సీఎం సభకు ఇద్దరు మంత్రులు, ఓ ఎమ్మెల్యే హాజరు కాలేదని.. దీంతోనే సీఎం అందరినీ కలుపుకుని పోవడం లేదని

2లో

# లగచర్ల ఘటనపై బీజేపీ ఎంపీల సంచలన వ్యాఖ్యలు

సోదరుడు అక్కడ ఉన్న రైతులను బయపెట్టారని అన్నారు. భూములు ఎలాగైనా గుంజుకుంటామని చెప్పారన్నారు. ఈ ఘటన తర్వాత రాత్రి గ్రామాల్లోకి వచ్చి పోలీసులు ఇష్టం వచ్చినట్లుగా దాడి చేశారని అన్నారు. గొడవ జరిగిన ఘటనలో కాంగ్రెస్ పార్టీ వారిని వదిలేసి మిగతా వారిని అరెస్ట్ చేశారని మండిపడ్డారు. భూములు ఇవ్వమని చెబితే సీఎం రేవంత్ స్వయంగా వెళ్లి వారిని కలిసి మాట్లాడితే బాగుండేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. కానీ ఇవన్నీ చేయకుండా భయపెట్టి దాడులు చేయించి ఇలా చేయడం కరెక్టు కాదని హితవు పలికారు. సీఎం సోదరుడు అక్కడికి వెళ్లవచ్చు కానీ తనను అక్కడికి వెళ్లకుండా ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. రైతులతో దౌర్జన్యంగా బెదిరించి సంతకాలు పెట్టించుకుంటున్నారని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి సీఎం అయితే తమ నియోజకవర్గం బాగుంటుందని అనుకుంటే మీరేమో జనాలపై కక్ష కట్టారని ధ్వజమెత్తారు. ఓటేసి గెలిపించిన జనాల కాంటే మీకు ఫార్మా కంపెనీ ముఖ్యమా అని ప్రశ్నించారు. సీఎం కొడంగల్ వాసి కాదు వలస వచ్చారని విమర్శలు చేశారు. మీకు నచ్చిన వారికి కంపెనీలు అప్పజెప్పడానికే ఫార్మా కంపెనీలు పెడుతున్నారా అని నిలదీశారు. వెంటనే లగచర్ల బాధితులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పంథాలు వద్దు నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష ముఖ్యమని తెలిపారు. పేదల ఉసురు పోసుకున్న కేసీఆర్ ఇంటికి పోయారని.. మీరు 11 నెలలకే పేదల ఉసురు పోసుకుంటున్నారని విమర్శించారు. సీఎం రేవంత్ అహంకారం వీడాలి..రైతులను ఒప్పించి భూములు తీసుకోవాలని డీకే అరుణ కోరారు.

# గ్యాంగ్‌స్టర్ల రాజధానిగా ఢిల్లీ: సీఎం

ఎవరినైనా చంపుతాం, ఎవరినానా పొడుస్తాం అనుకుంటున్నారు. పోలీసులు అచేతనంగా ఉండిపోతున్నారు. ఢిల్లీ శాంతి భద్రతలు అమిత్‌షా చేతిలో ఉన్నప్పుడు ఢిల్లీవాసుల కోసం ఆయన ఏమి చేస్తున్నారు? శాంతిభద్రతల పరిస్థితి క్షీణించింది. దోపిడీలు, హత్యలు నిత్యకృత్యమవుతున్నాయి. అయినా సరే హెూం మంత్రికి ఎన్నికల ప్రచారం తప్ప మరొకటి పట్టడం లేదు" అని మీడియాతో మాట్లాడుతూ అతిషి అన్నారు. ఈశాన్య ఢిల్లీలోని సుందర్ నగ్రిలో గత వారం హత్యకు గురైన 28 ఏళ్ల యువకుడి కుటుంబాన్ని ముఖ్యమంత్రి పరామర్శించారు. అనంతరం ఆమె ఢిల్లీలోని శాంతిభద్రతల పరిస్థితిపై మీడియాతో మాట్లాడారు. హతుని కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం ప్రకటించారు.

# బీఆర్‌ఎస్ చెట్టును ఎలా మొలవనివ్వవో చూస్తాం

అర్థం అవుతోందన్నారు. "రేవంత్ ఓ చీటర్, ఏ బ్రోకర్, ఓ కబ్జాకోరు. రేవంత్ ఒక గంజాయి మొక్క, కేసీఆర్ మర్రిచెట్టు. రేవంత్‌కు ఢీల్లీలో రాహుల్, సోనియా అపాయింట్ దొరకడం లేదు. కాంగ్రెస్ వాళ్లే రేవంత్ పదవి ఊడగొడతారు. సీఎం రేవంత్ రెడ్డి నన్ను రాక్షసుడు అన్నారు... అవును నేను రాక్షసుడ్నే. ప్రజల కోసం పనిచేసే రాక్షసుడిని. వరుసగా ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచాను. నిన్ను సొంత నియోజకవర్గంలో తరిమితే బయటకు వచ్చావు" అంటూ దుయ్యబట్టారు.

# గ్రూప్-1 పిటిషన్లపై విచారణ నవంబర్ 26కు వాయిదా

డివిజన్ బెంచ్ విచారించింది.కోర్టు తీర్పు వెలువడే వరకు గ్రూప్–1 ఫలితాలు విడుదల చేయొద్దని పిటిషన్ల తరపు అడ్వకేట్స్ డివిజన్ బెంచ్‌ను కోరారు. ఇందుకు జడ్జిలు అంగీకరించారు. అయితే అన్ని కేసులు కలిపి వింటామని జడ్జిలు చెప్పారు. అన్ని పిటిషన్లను అదే వారంలో కంప్లీట్ చేద్దామని జడ్జిలు చెప్పినట్లు సమాచారం. ఈ పిటిషన్లపై కౌంటర్‌లకు ప్రభుత్వ తరపు అడ్వకేట్లు సిద్ధంగా ఉండాలని జడ్జిలు చెప్పారు. వాదనలకు పిటిషనర్ల తరపు అడ్వకేట్ సుధీర్‌కు కూడా అవకాశం ఇస్తామని జడ్జిలు వెల్లడించారు.

## కల్లుగీతా కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులుగా కారెంగుల రవి గౌడ్, మంద రమేష్ గౌడ్





కాజీపేట, నవంబర్ 20 నమస్తే హైదరాబాద్

నిరంతరం గీతా కార్మికుల హక్కుల కొరకు ఉద్యమిస్తూ గౌడ కుల అభివృద్ధికి పాటుపడుతున్న కారంగుల రవి గౌడ్, మంద రమేష్ గౌడ్ లను తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం హనుమకొండ జిల్లా కార్యవర్గ సభ్యులుగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గౌని సాంబయ్య గౌడ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు ప్రకటించారు . ఈ సందర్భంగా రవి గౌడ్, రమేష్ గౌడ్ లు మాట్లాడుతూ శక్తివంచన లేకుండా గీతా కార్మికుల హక్కుల కొరకు ఉద్యమిస్తామని, హక్కుల సాధనే లక్ష్యంగా పనిచేస్తూ గౌడ కులాభివృద్ధికి పాటుపడతామని తెలిపారు.

# పంచామృతాలతో రాములవారికి సర్వాంగాభిషేకం



కాజీపేట, నవంబర్ 20 (నమస్తే హైదరాబాద్) ఓరుగల్లు మహా నగరం లో అతి ప్రాచీనమై, దక్షిణ కాశీగా పిలవబడుతున్న శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి, శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి దేవస్థానంలో కార్తీక మాసోత్సవాలలో భాగంగా బుధ వారం రోజున శ్రీ రామచంద్రస్వామి వారి జన్మనక్షత్రం (పునర్వసు) సందర్భంగా ఉదయం ఫల పంచామృతాలతో సర్వాంగాభిషేకం, మూల మంత్ర హెూమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామి వారిని దర్శించి, ప్రత్యేక అర్చనలు చేసి మూల మంత్ర హెూమంలో పాల్గొన్నారు. సాయంత్రం ఆకాశ దీపోత్సవం, ప్రదోషకాల రుద్రాభిషేకం, రాజోపచార పూజలు, నక్షత్ర హారతి, పవళింపు సేవ కార్యక్రమాలు నిర్వహించారు. తేది 25న సోమవారం రోజున ఉదయం రుద్రాభిషేకం నిర్వహించి భక్తులచే శ్రీ స్వామి వారికి అభిషేకం, సాయంత్రం ఆకాశ దీపోత్సవం, ప్రదోషకాల రుద్రాభిషేకం, రాజోపచార పూజలు, నక్షత్ర హారతి, పవళింపు సేవ కార్యక్రమాలు నిర్వహించబడునని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వార్లని దర్శించి, అభిషేకించి స్వామి వార్ల కృపకు పాత్రులు కాగలరని ఆలయ వర్గాలు తెలిపారు. ఈ కార్యక్రమాలో కార్యనిర్వహణాధికారి శేషు భారతి, శివాలయం చైర్మెన్ పైడిపాల రఘుచందర్, ఆధ్వర్యంలో నిర్వహించగా అర్చకులు పరాశరం విష్ణువర్ధనాచార్యులు, రాగిచేడు అభిలాష శర్మ , పారుపల్లి సత్యనారాయణ శర్మ, ధర్మకర్తలు బైరి రాజు, వస్కుల ఉమ, దండిగం శ్రీనివాస్, రొడ్డ దయాకర్, బోగి కేదారి, మాడిశెట్టి జ్ఞానేశ్వరి, శ్రీ రాజ రాజేశ్వర సేవాసమితి సభ్యులు, ఆలయ సిబ్బంది అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# తెలంగాణకు కెసిఆర్ కలుపు మొక్క..

### గత ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్ను నిర్వీర్యం చేశారు
### గతంలో ఒక్క ఎస్సీ కార్పొరేషన్ లోన్ ఇచ్చినపాపాన పోలేదు
### ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి గారి ప్రీతం



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి నవంబర్ 20: ముమ్మాటికీ తెలంగాణకు కెసిఆర్ కలుపు మొక్కనే అని అలాంటి మొక్కను రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎదగనీయబోమని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గత పది సంవత్సరాల కాలంలో ఒక్క దళితుని కూడా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లోన్లు ఇప్పిచ్చిన పాపను పోలేదని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి పై అవాకుల సచేవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. గతంలో ఇసుక దోపిడీ చేసిన గత ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత కరెంటును ఇచ్చిన ఘనత రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతి యూనివర్సిటీలో స్కిల్ డెవలప్మెంట్ పెట్టి యువత అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి తోడ్పాటు అందిస్తున్నారని తెలిపారు. పది సంవత్సరాలు పరిపాలించి ఇసుక దోపిడి చేసిన నువ్వు మా రాష్ట్ర ముఖ్యమంత్రిపై అనిత వ్యాఖ్యలు చేస్తే బీఆర్ఎస్ పార్టీని నామరూపాలు లేకుండా చేస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ ఓటమికి మండలంలో ఉన్న నాయకులు కార్యకర్తలు కంకణ బద్ధులై తరిమి కొట్టిన నీకు బుద్ధి రాలేదని అన్నారు. మరోసారి మా రాష్ట్ర ముఖ్యమంత్రిపై నోటి దురుసు వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, గ్రామ మాజీ సర్పంచ్ మిట్ట గడుపుల అనుఖ్, మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తప్పట్ల శంకర్, నాయకులు దాసరి శ్రీను, కలకోట్ల మల్లేష్, కొండ రాజు,మాచర్ల అనిల్, మిర్యాల నాగయ్య, మంగళపల్లి నాగరాజు, పోలేపాక అంజయ్య, వంగాల దాసు, మిర్యాల శ్రీను, చింతకుంట్ల హరీష్, మడిపెద్ది నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్లో నూతన మొబైల్ షాప్ అసోసియేషన్ ఏర్పాటు



ఘట్కేసర్ నవంబర్ 20 (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలో మొబైల్ షాప్ అసోసియేషన్ ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ ఛైర్పర్సన్ శ్రీ ముల్లి పావని జంగయ్య యాదవ్, సి ఐ పరశురాం, వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు బండారు శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ముందుగా అసోసియేషన్ వారికి శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ అసోసియేషన్ ఏర్పాటు చేసుకోవడం చాలా చక్కటి పని అని దీని ద్వారా ప్రతి ఒక్క షాప్ వారు ఒక్కరి మాటకి విలువలు ఇస్తూ వ్యాపారం చేసుకోవాలని, అదేవిధంగా కొన్ని చోట్ల నకిలి ఫోన్లు విక్రయిస్తున్నారని అలాంటి వాటిని అదుపు చేయవచ్చని, ప్రతి ఒక్కరు తమ తమ వ్యాపారం మంచిగా చేసుకొని నలుగురికి ఉపాధి కల్పించాలని, దొంగలించ బడిన ఫోన్స్ వస్తే వెంటనే పోలీస్ అధికారులకు తెలపాలని, లేనియెడల విక్రయ దారుడి ఆధార్ కార్డ్ తీసుకోవాలని తెలుపుతూ ప్రతి షాప్ యజమానులు తమ షాప్ యొక్క ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని సూచించారు...

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బండారు ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు బొక్క సంజీవ రెడ్డి, నాయకులు సిరాజ్ , కృపనిది, పల్లె విజయ్ గౌడ్ , అన్నుభయ్, ఘట్కేసర్ మొబైల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అనిగల శివ, వైస్ ప్రెసిడెంట్ నాగరాజు, జనరల్ సెక్రెటరీ లక్ష్మీనారాయణ, జాయింట్ సెక్రెటరీ రఫ్ఫీయుద్దీన్, ట్రెజరర్ ఎస్ కే కలీం, అడ్వైజర్ శ్రీనివాస్, ఫసి, యూనియన్ సభ్యులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు..

# మండల సిపిఐ(ఎం) నూతన కార్యదర్శిగా ఇంటి వెంకట్ రెడ్డి



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల నూతన మండల కార్యదర్శిగా ఇంటి వెంకటరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని సింగరాజుపల్లి లో తుమ్మ గార్డెన్ లో కాచం కృష్ణమూర్తి పేరుతో సిపిఐ(ఎం)5వ మండలమహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు . మండల కార్యదర్శిగా ఇంటి వెంకట్ రెడ్డి కమిటీ సభ్యులుగా రెడ్డి రాజుల నారాయణ, గడ్డం యాదగిరి ,బి వెంకన్న, పయ్యావుల బిక్షపతి, మాదారపు ఉప్పలయ్య ,ఐలాపురం నరసమ్మ ,దాసగాని సుమా, ఎన్నికైనట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు .

# గచ్చిబౌలి సిద్ధిక్ నగర్ లో ఒరిగిన నాలుగంతస్తుల భవనాన్ని పరిశీలించిన పీఏసీ చైర్మన్ గాంధీ



నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్) : కొండాపూర్ డివిజన్ పరిధిలోని గచ్చిబౌలి సిద్దిక్ నగర్ లో 5 అంతస్థుల భవనం అకస్మాత్తుగా ఒక పక్కకు ఒరగడంతో విషయం తెలుసుకున్న పిఎసి చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ సంఘటన స్థలానికి గౌరవ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి , కార్పొరేటర్ హమీద్ పటేల్,జిహెచ్ఎంసి,డీఆర్ఎఫ్ సిబ్బంది ,పోలీసు అధికారులతో కలిసి పరిశీలించారు. అర్ధరాత్రి వరకు ఉండి సహాయక చర్యల్లో పాల్గొని బాధిత కుటుంబాలకు భరోసాను కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ జిహెచ్ఎంసి, పోలీస్, డీఆర్ఎఫ్ ,విద్యుత్ ,అగ్నిమాపక అన్ని శాఖల అధికారులను అప్రమత్రం చేసి, సమన్వయం చేసుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకున్నామని, మంగళవారం ఉదయం హ్యాపీ రెసిడెన్సీకి ఆనుకుని రెండు పిల్లర్లకు గుంతలు తవ్వారు. దాని ప్రభావంతో రాత్రి 8.30 గంటల సమయంలో సదరు భవనం ఒక్కసారిగా గుంతల వైపునకు ఒరిగింది. లోపలున్న వారు ప్రమాదాన్ని ఊహించి బయటకు పరుగులు తీశారు. కాసేపటికి పోలీసులు, జీహెచ్ఎంసీ, విపత్తు స్పందన బృందాలు ఘటనా స్థలానికి చేరుకొని హ్యాపీ రెసిడెన్సీతోపాటు పక్కనున్న రెండు భవనాలనూ ఖాళీ చేయించి అందరినీ స్థానిక కమ్యూనిటీ హాలుకు తరలించారు. ఒరిగిన భవనాన్ని తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా తక్కువ విస్తీర్ణంలో ఆరు స్లాబులు వేశారని, కాలనీ రోడ్డు 12 అడుగులు మాత్రమే ఉందని అధికారులు వెల్లడించారు.. భవిష్యత్తులో ఇలాంటివి మళ్లీ పునరావృతం కాకుండా అన్ని రకాల చర్యలను తీసుకోవాలని అధికారులను పిఎసి చైర్మన్ గాంధీ ఆదేశించారు. కాలనీ వాసులు ఎటువంటి భయబ్రాంతులకు గురి కావొద్దు అని, అన్ని రకాల స్వీయ రక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ భరోసా కల్పించారు. అక్రమ నిర్మాణాలు, అక్రమ సెల్లారు లు తవ్వే వారి విషయంలో ఎటువంటి ఉదాసీనత పాటించకూడదు అని, కఠిన చర్యలు తీసుకోవాలని , ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదు అని ,ప్రజలకు ఇబ్బందులకు గురి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇంజనీరింగ్ నిపుణుల సలహా తీసుకున్న తర్వాత బిల్డింగ్ కూల్చి వేయాల లేదా అనేది నిర్ణయం తీసుకుంటామని, ప్రస్తుతానికి ఎటువంటి ప్రమాదం లేకుండా ముందస్తు చర్యలో భాగంగా చుట్టుపక్కల ఉన్న వాళ్ళందరిని ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించామని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.

# కొడకండ్ల మార్కెట్ చైర్మన్ గా నల్ల అండాలు

దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్): మార్కెట్ కమిటీ చైర్మన్ గా నల్ల అండాలను ప్రమాణ స్వీకారం చేయించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి:

దేవరుప్పుల మండలం నిర్మల గ్రామానికి చెందిన నల్ల అండాలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పనిచేసింది. గతంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు మాజీ జడ్పీటీసీ గా ఉండి పేద ప్రజల కోసం ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు ప్రతి గడపగడప అందజేశారు. పాలకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నాయకత్వంలో, దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు పనిచేస్తున్నారు. బుధవారం వారి సతీమణికి నూతనంగా కొడకండ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ గా నల్ల






అండాలుతో పాటు వైస్ చైర్మన్ ఈ రెంటి సాయి కృష్ణ, మరియు మార్కెట్ కమిటీ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించిన , పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి,రాష్ట్ర ఎస్టి ఎస్సి సెల్ చైర్మన్ ప్రీతం కుమార్. ఈ సందర్భంగా మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ వారికే గుర్తింపు ఉంటుందని కొనియాడారు. కొడకండ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ చేసినందుకు ప్రతి ఒక్క రైతుకు న్యాయం చేస్తానని నూతన చైర్మన్ నల్ల అండాలు తెలిపారు. మార్కెట్లో రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించి దళారుల వ్యవస్థ లేకుండా చేయాలనేదే తన సంకల్పం అన్నారు. రైతును రాజుగా మార్చేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంకణం కట్టారని అందుకు పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో, పాలకుర్తి నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. మండల అధ్యక్షులు. యూత్ అధ్యక్షులు. రైతులు, స్థానిక ప్రజలు, నాయకులు,కార్యకర్తలు, తదితరులు,పాల్గొన్నారు

# ప్రజా పాలన పై కళాయాత్ర

నాగారం, నమస్తే హైదరాబాద్ :(నవంబర్ 20) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్నటువంటి సంక్షేమ పథకాల పైన నాగారం మండల కేంద్రంలో అదేవిధంగా వర్ధమానుకోట, ఫణిగిరి గ్రామాలలో మంగళవారం కళాయాత్ర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక సారధి టీం లీడర్ ఎర్ల సాయి మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కు గ్యాస్ సిలిండర్, రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,





స్కిల్ యూనివర్సిటీ, రెసిడెన్షియల్ స్కూలు, రైతుకు రెండు లక్షల రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత కరెంటు, యువతకు ఉద్యోగాలు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్స్,స్వయం సహాయక సంఘాలకు నిధులు, గిరిజన శిక్షణ ఉపాధి కేంద్రాలు ఎన్నో రకాల అభివృద్ధి పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టినటువంటి పథకాలను, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు కళారూపాల ద్వారా జిల్లా నలుమూలల కళా ప్రదర్శనలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగారం మండల ఎంపీడివో మారయ్య సాంస్కృతిక సారధి కళాకారులు గడ్డం ఉదయ్,వెన్నెల, నాగరాజు, పాలకుర్తి శ్రీకాంత్, మాగి శంకర్, పాక ఉపేందర్, మేడిపల్లి వేణు, గజ్జి మంజుల,సిరిపాంగి రాధ, మల్లెపాక శిరీష, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పోచారం మున్సిపల్ పరిధిలో, నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

ఘట్కేసర్ 20 నవంబర్ (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, పోచారం మున్సిపల్ పరిధిలో గురువారం రోజున విద్యుత్ అంతరాయం ఉందని అసిస్టెంట్ ఇంజనీర్ వి. ప్రదీప్ కుమార్ తెలిపారు. 21 నవంబర్ 2024 రోజున ఉదయం 0:30 నుండి సాయంత్రం 16:00 గంటల వరకు 11కె.వి నిర్వహణ డిటిఆర్ నిర్వహణ మరియు చెట్ల కత్తిరింపు పనులు కారణంగా 11 కె.వి. జోడిమెట్ల ఫీడర్లో 33/11 కె.వి. పోచారం సబ్ స్టేషన్ కవర్ చేయబడిన విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, పోచారం విలేజ్, అన్న నగర్, డాక్టర్స్ కాలనీ, శివాలయం ఏరియా, సిరిని హిల్స్, సూర్య కన్స్ట్రక్షన్స్ మరియు ఇన్ఫోసిస్ ఏరియా. ఈ విద్యుత్ అంతరాయానికి ప్రజలు సహకరించగలరు.

# గీత మందిర్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు





ఘట్కేసర్ నవంబర్ 20 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ గీత మందిర్ ఆలయం మరియు పరిసర ప్రాంతాల్లో 8 సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి ప్రారంభించడం జరిగినది, ఘట్కేసర్ ఎస్ హెచ్ ఓ పరశురాం గీత మందిర్ ఆలయ ప్రాంగణంలోని సీసీ కెమెరాలు ఏర్పాటు ను గమనించారు. పరశురాం మాట్లాడుతూ సేఫ్టీ మరియు సెక్యూరిటీ దృశ్య ఈ విధంగా అన్ని ఆలయాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు కు సహకరించిన కమిటీ మెంబర్స్ ను సత్కరించడమైనది.

# కార్పొరేటర్ ఉప్పలపాటిని శ్రీకాంత్ కలిసిన. .... ఏస్ఎంఆర్ హై ల్యాండ్ అపార్ట్మెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు




నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్) : మియాపూర్ డివిజన్ పరిధి లోని ఏస్ఎంఆర్ హై ల్యాండ్ అపార్ట్మెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ను బుధవారం తన నివాసం వద్ద మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ వారికీ శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని వారికి కార్పొరేటర్ సూచించారు. ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి గాని తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంఆర్ హై ల్యాండ్ ,అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మల్లారెడ్డి, గౌరవ ఉపాధ్యక్షులు సదానంద, అధ్యక్షులు నర్సిరెడ్డి, ఉపాధ్యక్షులు జై తీర్థ, నవీన్, జనరల్ సెక్రెటరీ లక్ష్మణ్ రావు, అసోసియేషన్ సభ్యులు పిచ్చయ్య, హరి కిషోర్, శోభ, సుగుణ, బాలరాజ్, రాజేష్ పాండే,వాణి, కళ్యాణ్, వేదశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి క్షేత్రంలో కార్తీక భక్తుల సందడి

ధర్మపురి, నవంబరు 20 ధర్మపురి క్షేత్రంలో బుధవారం కార్తీక భక్తుల సందడి నెలకొం ది. స్థానిక లక్ష్మీ నృసింహ స్వామి, అనుబంధ రామలింగేశ్వ స్వామి ఆలయాల్లో భక్తుల రద్దీ పెరిగింది. గోదావరి నదిలో భక్తులు కార్తీక స్నానాలు ఆచరించారు. నదిలో కార్తీక దీపాలు వదిలారు. నరసింహుని ఆ లయంలో భక్తులు అభిషేకాది పూజలు, కుంకుమార్చన, స్వామి వారల నిత్య కల్యాణం జరిపించి పూజలు చేశారు. స్వామి వారలకు ఆలయ వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ, వేద పారాయణదారు పాలెపు ప్రవీణ్కుమార్శర్మ నిత్య పూజలు, అభిషేకాది కార్యక్రమాలు నిర్వహించారు. శేషప్ప కళావేదికపై బ్రహ్మశ్రీ పాలెపు భరత్శర్మచే కార్తీక పురాణ ప్రవచనాలు చేశారు. భరత్శర్మను ఆలయం పక్షాన స్వామి శేష వస్త్ర, ప్రసాదాలు బహుకరించి సన్మానించారు. కార్తీక మాసం పురస్కరించుకుని ధర్మపురి వద్ద గోదావరి హారతి 19 వ రోజు బుధవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఆలయ వేదపండితులు, అర్చకులు, సిబ్బంది, భక్తులు, మహిళలు మంగళ గోదావరి నది వరకు శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం నదీ మాతకు హారతి ఇచ్చి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పంచామృతాలతో రాముల వారికి సర్వాంగాభిషేకం



కాజీపేట, నవంబర్ 20 (నమస్తే హైదరాబాద్) ఓరుగల్లు మహా నగరంలో అతి ప్రాచీనమై, దక్షిణ కాశీగా పిలవబడుతున్న శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి, శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి దేవస్థానంలో కార్తీక మాసోత్సవాలలో భాగంగా బుధ వారం రోజున శ్రీ రామచంద్రస్వామి వారి జన్మనక్షత్రం (పునర్వసు) సందర్భంగా ఉదయం ఫల పంచామృతాలతో సర్వాంగాభిషేకం, మూల మంత్ర హెూమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామి వారిని దర్శించి, ప్రత్యేక అర్చనలు చేసి మూల మంత్ర హెూమంలో పాల్గొన్నారు. సాయంత్రం ఆకాశ దీపోత్సవం, ప్రదోషకాల రుద్రాభిషేకం, రాజోపచార పూజలు, నక్షత్ర హారతి, పవళింపు సేవ కార్యక్రమాలు నిర్వహించారు. తేది 25న సోమవారం రోజున ఉదయం రుద్రాభిషేకం నిర్వహించి భక్తులచే శ్రీ స్వామి వారికి అభిషేకం, సాయంత్రం ఆకాశ దీపోత్సవం, ప్రదోషకాల రుద్రాభిషేకం, రాజోపచార పూజలు, నక్షత్ర హారతి, పవళింపు సేవ కార్యక్రమాలు నిర్వహించబడునని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వార్లని దర్శించి, అభిషేకించి స్వామి వార్ల కృపకు పాత్రులు కాగలరని ఆలయ వర్గాలు తెలిపారు. ఈ కార్యక్రమాలో కార్యనిర్వహణాధికారి శేషు భారతి, శివాలయం చైర్మెన్ పైడిపాల రఘుచందర్, ఆధ్వర్యంలో నిర్వహించగా అర్చకులు పరాశరం విష్ణువర్ధనాచార్యులు, రాగిచేడు అభిలాష శర్మ , పారుపల్లి సత్యనారాయణ శర్మ, ధర్మకర్తలు బైరి రాజు, వస్కుల ఉమ, దండిగం శ్రీనివాస్, రొడ్డ దయాకర్, బోగి కేదారి, మాడిశెట్టి జ్ఞానేశ్వరి, శ్రీ రాజ రాజేశ్వర సేవాసమితి సభ్యులు, ఆలయ సిబ్బంది అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలన్నింటిని వెంటనే అమలు చేయాలి -కొత్తపల్లి శివకుమార్



నాగారం, నమస్తే హైదరాబాద్ :(నవంబర్ 20) ఎన్నికల ప్రణాళికలో ప్రజలకు ఇచ్చినటువంటి హామీలన్నింటిని వెంటనే అమలు చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అన్నారు. మంగళవారం నాగారం మండలం పసునూరు గ్రామంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ జనరల్ బాడీ సమావేశం డివిజన్ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా వచ్చిన కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయడం ద్వారా మాత్రమే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న దుర్మార్గపు విధానాల మూలంగా పీడిత ప్రజానికం అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మత తత్వ ఫాసిస్ట్ విధానాల మూలంగా ప్రజల మధ్య చీలికలు వచ్చి అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మతం పేరుతో కులం పేరుతో ప్రజల మధ్యన చిచ్చు పెడుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టవలసిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలు రద్దు అయ్యేంత వరకు ఉద్యమాలను కొనసాగిస్తామని హెచ్చరించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కుంటి సాకులు చెప్పకుండా తాము ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు పరచాలని లేనియెడల సరైన సమయంలో ప్రజలు మీకు గుణపాఠం చెప్తారని తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తుంగతుర్తి డివిజన్ కు ఏడుగురితో కూడిన నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన డివిజన్ కమిటీ కార్యదర్శిగా కామ్రేడ్ పేర్ల నాగయ్య, సహాయ కార్యదర్శిగా గొడ్డలి నరసయ్య, సభ్యులుగా వేర్పుల లక్ష్మయ్య, వేర్పుల పరుశురాం, కందుకూరి కొండయ్య మరొక ఇద్దరిని కోఆప్షన్ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పార్టీ నాయకులు మామిడి సుధాకర్, సూరారపు మల్లేష్, పెరుమల్ల భాస్కర్,రాయల రాజ్ కుమార్,ఎర్రబెల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఏసుప్రభు చూపిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలి



సిఎస్ఐ చర్చి ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి నవంబర్ 20: ఏసుప్రభు చూపిన శాంతి, కరుణ, దయ మార్గాల్లో ప్రతి ఒక్కరూ నడవాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి గారి ప్రీతం కోరుకున్నారు. బుధవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో నూతనంగా నిర్మించిన స్థానిక సి ఎస్ ఐ చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాస్టర్లు సంఘస్థల సమక్షంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏసుప్రభు అనుగ్రహంతో అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, గ్రామ మాజీ సర్పంచ్ మిట్ట గడుపుల అనుఖ్, మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తప్పట్ల శంకర్, నాయకులు దాసరి శ్రీను, కలకోట్ల మల్లేష్, కొండ రాజు,మాచర్ల అనిల్, మిరియాల నాగయ్య, మంగళపల్లి నాగరాజు, పోలేపాక అంజయ్య, వంగాల దాసు, మిర్యాల శ్రీను, చింతకుంట్ల హరీష్, మడిపెద్ది నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలను నిరోధించుటకు ప్రజలందరూ కృషి చేయాలి - ఎస్సై ఎం.ఐలయ్య



నాగారం, నమస్తే హైదరాబాద్ :నవంబర్ 20 ) మాదకద్రవ్యాలను నిరోధించుటకు ప్రజలందరూ కృషి చేయాలని ఎస్ఐ ఎం. ఐలయ్య అన్నారు నాగారం మండల కేంద్రంలో మంగళవారం పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్స్ కు వ్యతిరేకంగా నాగారం మండలం ఎస్సై ఎం.ఐలయ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంజాయి, కొకైన్, హెరాయిన్, నల్లమందు,డ్రగ్స్ లాంటి మత్తు కలిగించే మాదకద్రవ్యాల పట్ల ప్రజలు యువత అప్రమత్తంగా ఉండాలని, మాదక ద్రవ్యాలు అమ్మే ప్రదేశాల గురించి, మాదకద్రవ్యాలు వినియోగించే వ్యక్తుల గురించి సమాచారం ఉంటే పోలీసు శాఖ వారికి 100 నెంబర్ కు గాని 1093 కి గాని తెలియజేయాలని తెలిపారు. విద్యార్థి దశలో, యువకులు మత్తు, మాదక ద్రవ్యాలను వినియోగించి ఆరోగ్యం,జీవితాలను, భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, తల్లిదండ్రులను కుటుంబాలను నష్టాల పాలు చేయవద్దని తెలిపారు. వివిధ రకాల మాదక ద్రవ్యాలు ,వాటి వినియోగం వలన కలిగే నష్టాలు, డ్రగ్స్ కు వ్యతిరేకంగా చేయవలసిన పనులు, పోలీసు శాఖ వారిని సంప్రదించవలసిన నెంబర్లను తెలియజేస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఎల్లయ్య, రవీందర్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన బిజెపి మాజీ మండల అధ్యక్షుడు



నమస్తే హైదరాబాద్ : భారతీయ జనతా పార్టీ సభ్యులు వనం బాలయ్య, కృష్ణ, వాళ్ల నాన్న వనం నర్సయ్య అంత్యక్రియలలో భాగంగా బారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొని వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంత్యక్రియల నిమిత్తం ఆత్మకూర్ మండల మాజి అద్యక్షులు, ప్రస్తుత జిల్లా నాయకులు, తడిసిన మల్లారెడ్డి 5000/- రూపాయలు, రహీంఖాన్ పేట గ్రామ శాఖ తరపున 5000/- రూపాయలు, మొత్తం 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రహీంఖాన్ పేట గ్రామ శాఖ అద్యక్షులు బూడిద నరేందర్, సీనియర్ నాయకులు బండి ఉప్పలయ్య, కొత్త భాస్కర్ రెడ్డి, తాళ్లపెల్లి చంద్రమౌళి, గజం రాములు, గోరెంకల మల్లయ్య, తాళ్లపెల్లి సాయి, కల్వల నరేష్, పాల్గొన్నారు.

# 3 మ్యాచ్‌లు, 2 సెంచరీలతో 452 పరుగులు..



నవంబర్ 22 నుంచి ప్రారంభం కానున్న బోర్డర్-గవాస్కర్ టెస్టు సిరీస్ కోసం భారత్, ఆస్ట్రేలియా జట్లు సిద్ధమవుతున్నాయి. ఈ సిరీస్‌లో విజయం సాధించేందుకు ఆస్ట్రేలియా.. విరాట్ కోహ్లీ, యశస్వి జైస్వాల్, రిషబ్ పంత్‌లను టార్గెట్ చేస్తుందనడంలో సందేహం లేదు. అటు స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్, మార్నస్ లబూషేన్‌ల వికెట్లు టీమ్ ఇండియాకు కీలకం. ఈ మూడు వికెట్లు పడగొట్టడంలో టీమిండియా పక్కా ప్రణాళికలు రచిస్తోంది. ఇదిలా ఉంటే.. ఓ ఆస్ట్రేలియా బ్యాటర్ తాజా ఫామ్ భారత జట్టును మరింత ఆందోళనకు గురి చేస్తోంది. అతడెవరో కాదు అలెక్స్ క్యారీ. మిడిల్ ఆర్డర్‌లో ఆస్ట్రేలియాకు పిల్లర్‌గా అలెక్స్ క్యారీ నిలబడటం ఖాయంగా కనిపిస్తోంది.రెండు నెలల క్రితమే ఇంగ్లాండ్ పర్యటనలో వన్డే సిరీస్‌లో మంచి ప్రదర్శన కనబరిచిన క్యారీ.. ఇప్పుడు ఆస్ట్రేలియా దేశవాళీ ఫస్ట్‌క్లాస్ టోర్నీ షెఫీల్డ్ షీల్డ్‌లో తన అద్భుతమైన బ్యాటింగ్‌ను కొనసాగించాడు. బోర్డర్-గవాస్కర్ టెస్ట్ సిరీస్‌కు సన్నాహకంగా దక్షిణ ఆస్ట్రేలియా తరపున క్యారీ కేవలం 3 మ్యాచ్‌ల్లోని 6 ఇన్నింగ్స్‌లలో 90 సగటుతో 452 పరుగులు చేశాడు. ఈ సమయంలో అతడి బ్యాట్‌తో రెండు భారీ సెంచరీలు వచ్చాయి. అలాగే 6 ఇన్నింగ్స్‌ల్లో వరుసగా 90, 111, 42, 123(నాటౌట్), 44, 42 పరుగులు చేశాడు. అలెక్స్ క్యారీ గత ఆరు ఇన్నింగ్స్‌ల్లో 40కి తక్కువ స్కోరు చేయకపోవడం విశేషం. ఈ విపరీతమైన ఫామ్ టీమిండియాకు ఆందోళన కలిగిస్తోంది. భారత్‌తో మొదలయ్యే బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో అలెక్స్ క్యారీ వికెట్ కీపర్‌గా ఖాయం అనిపిస్తోంది. టాప్ ఆర్డర్‌లో ఉస్మాన్ ఖవాజా, స్టీవ్ స్మిత్, మార్నస్ లబూషేన్, ట్రావిస్ హెడ్‌లు ఉండగా.. ఫామ్‌లో ఉన్న క్యారీ ఫినిషర్‌గా బరిలోకి దిగనున్నాడు.ఒకవైపు క్యారీ.. ఆ తర్వాత పాట్ కమిన్స్ సహా బౌలర్లు కూడా లోయర్ ఆర్డర్‌లో సపోర్ట్ ఇస్తారు. పరిస్థితులకు అనుగుణంగా బ్యాట్ ఝుళిపించగల సత్తా ఉన్న క్యారీ.. వేగంగా బ్యాటింగ్ చేయడంలోనూ పేరు తెచ్చుకున్నాడు. తద్వారా ఎలాంటి పరిస్థితుల్లోనైనా మ్యాచ్ టెంపోను మార్చగల ఆటగాడు అలెక్స్ క్యారీ. అందుకే ప్రస్తుతం అలెక్స్ క్యారీ అద్భుతమైన ఫామ్ ఆస్ట్రేలియా జట్టుకు ఆనందాన్ని కలిగిస్తుంటే.. టీమిండియాను భయాందోళనకు గురి చేస్తోంది. దీన్ని బట్టి చూస్తే ఇప్పుడు అలెక్స్ క్యారీని కట్టడి చేసేందుకు భారత జట్టు స్పెషల్ ప్లాన్ వేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన రాయిపల్లి గ్రామం ప్రజలు



నమస్తే హైదరాబాద్ : మండల కేంద్రంలోని రాయిపెల్లి గ్రామ కొంతమంది మనసున్న మనుషులు మానవత్వాన్ని చాటుకున్నారు. మృతురాలి కుటుంబానికి సహాయం కోసం కొంతమంది మానవత్వాన్ని చాటి చందాల రూపంలో వసూలు చేసిన మొత్తం నగదు 33300/- రూపాయలు మరియు 50 కేజీ లా బియ్యాన్ని గ్రామ పెద్దల సమక్షంలో వాళ్ల కుటుంబానికి అందజేయడం జరిగింది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..